


# జ్ఞాపకాలు

తెలుగు సినీ నట గాయనీగాయకుల
అనుభవాల పుటలు, అంతరంగ మజిలీలు





డా॥ కంపల్లె రవిచంద్రన్



**జ్ఞాపకాలు**
**ప్రథమ ముద్రణ :** జూన్ 2005
**ద్వితీయ ముద్రణ :** మార్చి 2006
**తృతీయ ముద్రణ :** జూలై 2013
భారతీయ సినిమా శత వసంతాలు
పూర్తి చేసుకున్న సందర్భంగా...

**ప్రతులు :** 500

© సర్వహక్కులు రచయితవి

**ముఖచిత్ర రూపకల్పన :**
తాళ్ల శ్రీకాంత్

**వెల :**
రూ. **250**/-
US $ 15 (abroad)

**పుస్తక రూపకల్పన :**
మాటూరి సూరిబాబు,
తాళ్ల శ్రీకాంత్
క్రియేటివ్‌లింక్స్

**ముద్రణ :**
కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్,
విద్యానగర్, హైదరాబాద్.

**ఈ పుస్తకం ప్రతులకు :**
విశాలాంధ్ర బుక్ హౌస్ (అన్ని పట్టణాల్లోని శాఖలు)
నవోదయ బుక్ హౌస్
తెలుగు బుక్ హౌస్

**GNAPAKALU**
***First Edition :*** June 2005
***Second Edition :*** March 2006
***Third Edition :*** July 2013
***Indian Cinema Centenary Occasion***

© Author

***Cover Design***
Thalla Sreekanth

***Price***
Rs. **250**/-
US $ 15 (abroad)

***Layout & Design by***
Maturi Suribabu,
Thalla Sreekanth
CREATIVE LINKS

***Printed at***
Karshak Art Printers
Vidyanagar, Hyderabad.

***Copies available at***
Visalaandhra Book House (all branches)
Navodaya Book House
Telugu Book House

# ఎవరెవరి 'జ్ఞాపకాలు'...


1. కలకలా ఆ కోకిలేమో పలుకరించె వింటివా............ పి.శాంతకుమారి............ 13
2. మదిలోని మధురభావం............ ఆర్.బాలసరస్వతీ దేవి............ 27
3. అభిమానుల ఆశీస్సులే శ్రీరామరక్ష............ సి.కృష్ణవేణి............ 37
4. స్వర్ణయుగం పరిసమాప్తమైపోయింది............ 'వాహినీ' కుమారి............ 43
5. ఎవరినే... నేనెవరినే............ ఎస్.వరలక్ష్మి............ 49
6. మనసున మల్లెల మాలలూగెనే............ పి.భానుమతీ రామకృష్ణ............ 59
7. ప్రేమయే జగతీ............ జి.వరలక్ష్మి............ 75
8. ఈ వనిలో కోయిలనై............ టి.జి.కమలాదేవి............ 83
9. జీవితమే సఫలమూ.. రాగసుధా భరితమూ............ జిక్కీ............ 91
10. భలే దొరలకు దొరకని సొగసు............ టి.కనకం............ 101
11. సంగీతమే పరమానంద సాధకం............ ఏ.పి.కోమల............ 109
12. హైలో హైలెస్సో హంసగదా నా పాట............ జమునారాణి............ 117
13. జయమ్ము నిశ్చయమ్మురా............ ఉడుత సరోజిని............ 124
14. నవ్వుల నదిలో పువ్వుల పడవ............ పి.లీల............ 131
15. మొక్కజొన్న తోటలో ముసురుకొచ్చే పాట............ కె.రాణి............ 137
16. పాడనా తెలుగు పాట............ పి.సుశీల............ 144
17. నీలి మేఘాలలో... గాలి కెరటాలలో............ ఎస్.జానకి............ 154
18. మసక మసక చీకటిలో మత్తెక్కించే పాట............ ఎల్.ఆర్.ఈశ్వరి............ 165
19. చందమామ రావే జాబిల్లి రావే............ బి.వసంత............ 170
20. ఎప్పుడూ నాదొక వెరైటీయే............ రమోలా............ 176
21. పాడిన పాటలు తక్కువే గానీ............ రమణ............ 184
22. ఓహో చారుశీలా............ అక్కినేని నాగేశ్వరరావు............ 188
23. నీలి మేఘమాలనో... నీలాల తారనో............ పి.బి.శ్రీనివాస్............ 197
24. ఏ దివిలో విరిసిన పారిజాతమో............ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం............ 205
25. కురిసే వెన్నెల్లో మెరిసే గోదారి............ వి.రామకృష్ణ............ 219

# కల కలా ఆ కోకిలేమో పలుకరించె వింటివా...

పి. శాంతకుమారి

**'ఎన్నాళ్లని నా కన్నులుకాయగ ఎదురు చూతురా గోపాలా...', 'మమతలెరిగిన కన్నయ్యా మనసు తెలిసిన ఓనాన్నా...' వంటి పాటలు విని, వాటిలో చిప్పిలుతున్న ప్రేమ, భక్తి, వాత్సల్యానురాగ రసాలను ఆస్వాదించి సమ్మోహితులుకాని సంగీతప్రియులు లేరు. ఈ చతుర్విధ రసాలు ఒక్కసారిగా పలికేది అటు నాగయ్య గాత్రంలోను, ఇటు శాంతకుమారి కంఠంలోను. అరుదైన నటనకే బిరుదై, తెర మీదనే కాకుండా నిజ జీవితంలో కూడా శాంత రసాన్ని ఆవిష్కరించి, అంతకంటే మధురమైన తన గాత్రంతో ప్రేక్షకులను ఆనందడోలికల్లో తేలియాడించిన సంగీతజ్ఞురాలిగా, భర్తతో కలిసి ఉత్తమ చిత్రాలు నిర్మించిన నిర్మాత్రిగా, కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించిన విశిష్ట నటగాయకి పి.శాంతకుమారి. భర్త మరణించిన తర్వాత పరిశ్రమకు దూరంగా ఉంటూ సంగీత సాధనలో, భగవంతుని ధ్యానంలో శేషజీవితాన్ని హాయిగా గడుపుతున్న శాంతకుమారి జ్ఞాపకాలు ఆ పాత మధురాలు...**



నా అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సినిమా కోసం శాంతకుమారిగా మారాను. మాది కడప జిల్లా ప్రొద్దుటూరు. అయితే మా చిన్నాన్నకు పిల్లలు లేకపోవడంతో కడపలోనే పెరిగాను. మా అమ్మ పెద్దనరసమ్మగారు మంచి సంగీత విద్వాంసురాలు. అందువల్ల నాకూ చిన్నప్పటి నుంచే సంగీతమంటే ఇష్టం ఏర్పడింది. మా నాన్న శ్రీనివాసరావుగారికి ఎలాంటి వ్యాపకం ఉండేది కాదు. కేవలం పూర్వీకుల సంపదను అనుభవించడమే. ఆ విధంగా చాలానే పోగొట్టేశారు. దాంతో మా అమ్మమ్మే మమ్మల్ని చేరదీసి పెంచి చదువు సంధ్యలు నేర్పించింది. నాకు సంగీతం మీద ఆసక్తి పెరగడం గమనించి నన్ను సంగీతం కోసం మద్రాసులో ప్రొఫెసర్ సాంబమూర్తిగారనే పెద్ద సంగీతవిద్వాంసుల దగ్గర శిష్యురాలిగా చేర్పించింది. వారి వద్ద నేను గాత్రం, ఫిడేలు వాయిద్యం రెండూ నేర్చుకున్నాను. ఆ రోజుల్లో ఆడవాళ్లకు సంగీతం చెప్పించడమంటేనే గొప్ప.

అప్పట్లో ప్రతి సంవత్సరం చిదంబరంలో సంగీత పాఠశాలల మధ్య పోటీలు జరుగుతూ ఉండేవి. ఆ పోటీల కోసం మేమంతా చిదంబరం బయలుదేరాం. అప్పుడు మా గురువుగారైన సాంబమూర్తిగారు 'ఖరహరప్రియ' రాగంలో కీర్తన లేవైనా చెప్పించానా? అని అడిగారు. నేను చెప్పలేదన్నాను. "అరెరె ఆ రాగంలోని కీర్తనలేవైనా నేర్చుకుని ఉంటే పోటీకి బావుండేది'' అని బాధపడ్డారు. నేను ఆ రాగాన్ని ఒకసారి పాడి వినిపించమన్నాను. ఆయన పాడుతుంటే మా స్నేహితురాలు శ్యామల స్వరాలు, సాహిత్యం రాసేసింది. గురువుగారి మాటల వల్ల ఎలాగైనా ఆ రాగంలోనే కీర్తన పాడి బహుమతి కొట్టేయాలనే పట్టుదల పెరిగింది. మరుసటి రోజు స్టేజీ ఎక్కి 'పక్కల నిలబడి కొలిచే...' అనే త్యాగరాజ కృతిని అందుకున్నాను. సాంబమూర్తి గారికైతే ఒకటే కంగారు. ఆయన నేర్పించని పాట పాడుతున్నాను కాబట్టి. సరిగ్గా పాడక స్కూలుకు చెడ్డ పేరు తెస్తానేమోనని వారి భయం. నేను మాత్రం స్వరాలల్లి స్థానాలు చెడకుండా సంగతులు

# మదిలోని మధురభావం...

ఆర్. బాలసరస్వతీ దేవి

**ఆమెది స్వరం కాదు. తెలుగు ప్రేక్షకులకో వరం. ఆమెది గాత్రం కాదు. సంగీత సరస్వతి తన ప్రతిభను రసజ్ఞులకు అందించడానికి పడే ఆత్రం. అనుకరణలకు అతీతమైన గాయకురాలిగా ఆమె గురించి తెలుగువారు సగర్వంగా చెప్పకుంటారు. ఎవరి విషయంలోనైనా భేదాభిప్రాయాలుంటాయేమో గానీ, ఆమె గాత్ర మాధుర్యం విషయంలో మాత్రం ఎవరికీ ఏలాంటి అభిప్రాయభేదముండదు. ఆమే రావు బాలసరస్వతీ దేవి. నేటి యువతరానికి తెలీక పోవచ్చుగాని మధ్య వయస్సు వారికీ, ఆపై వయస్సు వారికీ బాలసరస్వతీ దేవిని పరిచయం చేయక్కరలేదు. 'నల్లనివాడ నే గొల్లకన్నెనోయీ...' అంటూ ఆమె పాడితే విని మైమరచిన వారే వారంతా. అలా పాటే శ్వాసగా పెరిగిన అలనాటి మధుర గాయని ఆర్. బాలసరస్వతీదేవి.**



నేను 28.08.1928 సంవత్సరంలో పుట్టాను. గుంటూరు జిల్లా బాపట్ల మా స్వస్థలం. మా తండ్రి పార్థసారథిరావుగారు. తల్లి విశాలాక్షిగారు. మా నాన్న మంచి సంగీత ప్రియులు. స్వయంగా సితార, వీణవాయించేవారు. మాకు గుంటూరులో ఓ సినిమా థియేటర్ కూడా వుండేది. దాని పేరు రత్నా టాకీస్. మానాన్న గారికి సంగీతం పట్ల ఎంత అభిమానమంటే థియేటర్లో ఆడించే సినిమాల్లో మంచి సంగీతం లేదని ఆయనకనిపిస్తే వెంటనే ఆ సినిమా ప్రదర్శన నిలిపేయించి ఏదో ఒక నాటక సమాజాన్ని పిలిపించి పద్యనాటకం వేయించేవారు. ఆ విధంగా కూడా మా సినిమా వ్యాపారం దెబ్బతిని చివరకు థియేటర్ పరులపాలైంది.

మా అక్క, అన్నయ్యలకు నాటకాలు, సంగీతం అంటే అంతగా ఇష్టముండేది కాదు. వాళ్లు చక్కగా చదువుకునేవారు. కానీ నాకు మాత్రం చదువుకంటే సంగీతమంటేనే ఆసక్తి. మానాన్నతో పాటు ఏడ్చి, గీపెట్టి మరీ నాటకాలకు వెళ్లేదాన్ని. అలా నేను చూసిన నాటకాల్లోని పాటలను వెనువెంటనే పాడేసేదాన్ని. ఓసారి కపిలవాయి రామనాథ శాస్త్రి నాటకం ఆడుతూ, బ్రహ్మాండంగా పాడుతున్నారు. మేము ప్రేక్షకుల ముందు వరసలో కూర్చుని వున్నాము. నేను మా అమ్మతో ఒకటే గొడవ, ఆ పాటలు నాకొచ్చు, నేనూ పాడతానని, మా అమ్మ ఒద్దనడం... ఇవన్నీ రామనాథశాస్త్రిగారు గమనిస్తూనే వున్నారు. నాటకం మధ్యలో ఆపి స్టేజి దిగి వచ్చి నన్ను ఎత్తుకుని స్టేజి మీదకి తీసుకెళ్లి పాడవమ్మా తల్లీ... అని పాడించారు. 'నమస్తే మత్ప్రాణనాథ...' అంటూ పాడాను. నాకు సరిగ్గా అప్పుడు నాలుగున్నరేళ్లు. ఆ పాటే నా గాత్ర జీవితానికి నాంది. స్కూల్లో పాఠాలకన్నా నాకు పాటల పీరియడ్ అంటేనే చాలా యిష్టం. పాఠాలు ఎగ్గొట్టి మరీ స్నేహితురాళ్లతో ఆడుకునేదాన్ని. మూడో క్లాసుతోనే నా చదువుకు మంగళం పాడేసాను.

గుంటూరులోనే హిజ్ మాస్టర్స్ వాయిస్ ఆఫీసు ఉండేది. ఆ కంపెనీ కోసం కొప్పరపు సుబ్బారావుగారు నాటకాల సెట్లు అవీ రికార్డు చేయించేవారు. ఓగిరాల రామచంద్రరావుగారు మా నాన్నగారికి పరిచయస్తులు.

# అభిమానుల ఆశీస్సులే శ్రీరామరక్ష

**సి. కృష్ణవేణి**

**ఇప్పటి తరానికి కృష్ణవేణి అంటే ఎవరో తెలీదు గానీ సుమారు అరవై ఏళ్ల క్రితం విపరీతంగా స్టార్‌డమ్‌ను అందుకుని ప్రజాభిమానాన్ని అమితంగా చూరగొన్న తార ఆమె. "గొల్లభామ" చిత్రంలో కృష్ణవేణి అందచందాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. గాయనిగా, నటిగా, భారతదేశ స్వాతంత్ర్య సమరం గురించి మొట్టమొదటి తెలుగు చిత్రం (మనదేశం) నిర్మించిన సాహసిగా, ఎం.ఆర్.ఏ. సంస్థ అధినేత్రిగా ఖ్యాతి గడించిన బహుముఖ ప్రతిభాశాలి కృష్ణవేణి.**

మాది పశ్చిమగోదావరి జిల్లా పంగిడి గ్రామం. 24.12.1924న పుట్టాను. మా నాన్న కృష్ణారావుగారు డాక్టర్‌గా పని చేసేవారు. నేను చిన్నప్పుడు సంగీతం ప్రత్యేకంగా నేర్చుకోలేదుగానీ స్కూలునాటకాల్లో ప్రహ్లాదుడు, ధ్రువుడులాంటి వేషాలు వేసేదాన్ని. బహుమతులు కూడా సంపాదించేదాన్ని. ఆ సమయంలోనే సి.పుల్లయ్యగారు పిల్లలతో సినిమా తీయాలనుకుని బాలతారల్ని వెతుక్కుంటూ రాజమండ్రి వచ్చారు. 'తులాభారం' నాటకంలో నన్ను చూసి వారి సినిమాల్లో నటించడానికి రమ్మని అడిగారు. అప్పుడు నా వయసు పదేళ్లు. నన్ను సి.పుల్లయ్యగారికి పరిచయం చేసింది - వారి ప్రొడక్షన్ మేనేజర్‌గా పని చేస్తున్న రేలంగి వెంకట్రామయ్యగారు.



నేను మొట్టమొదటనటించిన చిత్రం "అనసూయ'' (1936). అందులో 'అనసూయ' పాత్రే వేశాను. సి.పుల్లయ్యగారు "అనసూయ'' చిత్రం కోసమని 60 మంది పిల్లలను కలకత్తా తీసుకొచ్చారు. పిల్లల చదువు పోకూడదని ఆయన మాకంతా స్కూలు, క్లాసులుకూడా ఏర్పాటుచేశారు. కానీ నటన మీద ఉన్న ఆసక్తి వల్ల నా చదువు సరిగా సాగలేదు. ఆ సినిమా షూటింగ్ సమయంలో రేలంగిగారు మా పిల్లలందరినీ వారానికి రెండుసార్లు 'జూ'కి, సినిమాలకి, మ్యూజియంలకి తీసుకెళ్లేవారు. మధ్య మధ్యలో ఆయన జోక్‌లువేసి నవ్విస్తుండేవారు. "అనసూయ'' తర్వాత రాజమండ్రి వచ్చేసి మళ్లీ నాటకాలు వేయడం మొదలుపెట్టాను. ఆ సమయంలోనే మా నాన్నగారు మరణించారు. అప్పటి నుంచి అమ్మమ్మ బాబాయిల సంరక్షణలోనే పెరిగాను.

కొంతకాలానికి "తుకారాం'' (1937)లో నటించడానికి సి.ఎస్.ఆర్.ఆంజనేయులు నన్ను మద్రాసు తీసుకువచ్చారు. "తుకారాం" పెద్దగా విజయం సాధించలేదు. నేను హీరోయిన్‌గా నటించిన తొలి చిత్రం "కచదేవయాని" (1938) ఈ చిత్రం నాకు చాలా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత జయా ఫిల్మ్స్ "మహానంద" (1939) లో నటించడానికి వచ్చి ఇక మద్రాసులోనే ఉండి పోయాం. ఆ సినిమాలో నటిస్తున్న రోజుల్లోనే ప్రసిద్ధ దర్శక నిర్మాత మీర్జాపురం రాజావారితో నా వివాహం విజయవాడలో జరిగింది. వారు నిర్మించిన "భోజ కాళిదాసు'' (1940) లో నటించాను. ఆ చిత్రంలో అప్పటి హేమాహేమీలు కన్నాంబ, అద్దంకి శ్రీరామ్మూర్తి మొదలైన వారందరితోను కలిసి నటించడం నాకు చాలా ఉత్సాహంగా, గర్వంగా ఉండేది. ఈ మధ్యలో ఈస్టిండియా ఫిలిం కంపెనీ వాళ్లకు నాలుగు చిత్రాలకు కాంట్రాక్టు చేసుకుని "వరవిక్రయం''లో సుభద్ర వేషానికి ఒప్పుకున్నాను. కాని ఆ కాంట్రాక్టు సడలిపోవడంతో తప్పుకున్నాను. తర్వాత పుష్పవల్లి వేసింది.

# స్వర్ణయుగం పరిసమాప్తమైపోయింది

'వాహినీ' కుమారి

**"హృదయాన్ని అధిగమించి, ఆత్మలో కల్లోలం రేపగల శక్తి, మాటలో కాక, మౌనంలో ఎక్కువ సందేశాలు ఇవ్వగల విగ్రహం కుమారిలో నేను చూడగలిగాను. ఏదో ముగ్ధత్వాన్ని వెదజిమ్ముతాయి ఆమె నేత్రాలు. ఆమె నడకలో, bearingలో యేదో ఆత్మ విశ్వాసముంది. 'హిందీ తార జమున'లో ఉండే గంభీరత్వం, aristocracy కుమారిలో నాకు గోచరిస్తాయి." - గోరా శాస్త్రి.**

**ఇలా ఆ రోజుల్లో కుమారి ఎందరికో అభిమాన తార. ముఖ్యంగా వాహినీ చిత్రాల్లో 'కుమారి' తరచూ కనబడేది. "సుమంగళి", "దేవత" వంటి వాహినీ చిత్రాల్లో నటించి, ఆ సంస్థ నిర్మించిన చిత్రాలకే అలంకారంగా భాసించిన అలనాటి నటగాయని కుమారి.**



నా అసలు పేరు నగరాజకుమారి. ఆ తర్వాత రాజకుమారి.... సినిమాల్లో కుమారి. ఈ మూడు పేర్లు నావే. పేరు ప్రతిష్ఠలు పెరిగేకొద్దీ 'పేరు' తరుగుకొంటూ వచ్చిన విచిత్ర వైనం నాది. మా స్వగ్రామం తెనాలి. నేను మా తల్లితండ్రులకు మూడో సంతానం. మా తల్లి పేరు రమామణి, తండ్రి వేంకటేశ్వరరావు.

మా యింట్లో ఎవరికీ నటనపట్ల ఆసక్తి గానీ, అవగాహన గానీ లేదు. నాకు మాత్రం నటన పట్ల చాలా ఆసక్తి వుండేది. సినిమాల్లో చేరాలని అనుకునేదాన్ని. అది మా అన్నయ్యలకు యిష్టముండేది కాదు. కానీ నా సంకల్పం నాది. ఆ రోజుల్లో నేను చాలా అందంగా వుండేదాన్ని. చక్రాల్లాంటి పెద్ద కళ్లు, మిసిమి రంగూ... యివన్నీ చూసి నా చిన్నతనంలోనే సినిమా రంగం నుండి పిలుపులు వచ్చాయి. సి.పుల్లయ్యగారు తీస్తున్న "శ్రీకృష్ణతులాభారం'' లో అష్ట భార్యల్లో ఒక భార్యవేషానికి (పాత్ర పేరు గుర్తు లేదు) నన్ను అడిగితే మా అమ్మ భయపడి పంపలేదు. తర్వాత ఆ వేషానికి కాంచనమాలను తీసుకున్నారు. అదే విధంగా 'వేల్ పిక్చర్స్' వారు "సీతాకల్యాణం''లో సీత వేషం వెయ్యమన్నారు. దానికీ మా అమ్మ ససేమిరా కాదు అంది. ఆ వేషం తర్వాత బెజవాడ రాజరత్నం వేసింది... దేనికైనా ప్రాప్తముండాలి. లేకుంటే ఏమిటండీ! వచ్చిన అవకాశాలు కాలదన్నుకుంటారా? ఎవరైనా.

మా బాబాయి పువ్వుల అంజయ్యగారని వుండేవారు. ఆయన కన్నాంబగారి శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీలో వయొలినిస్టుగా పనిచేసేవారు. నన్ను చిన్ననాటినుంచీ యెరిగిన ఆయన మా అమ్మను ఒప్పించి బెజవాడలో యింటర్వ్యూకి పంపారు. సెలక్టు అయ్యాను. ఒకటి కాదు, మూడు వేషాలు దక్కించుకున్నాను. "దశావతారాలు'' (1937) చిత్రం సి.పుల్లయ్య గారు తీస్తారని మొదట్లో అనుకున్నారు. సి.పుల్లయ్యగారి స్నేహం చేతనే అంజయ్యగారు నన్ను బుక్ చేయించారు. కానీ కారణాంతరాల చేత పుల్లయ్యగారు మానుకున్నారు.

# ఎవరినే... నేనెవరినే...

### ఎస్. వరలక్ష్మి

**ఎస్. వరలక్ష్మి పేరు తలచుకున్న వెంటనే గుర్తుకు వచ్చేవి - 'రతిరాజాసుందరా రణరంగధీరా...' (పల్నాటియుద్ధం), 'పతిరూపమునీయరయా...' (బాలరాజు), 'మీరజాలగలడా నాయానతి...' (శ్రీకృష్ణ తులాభారం), 'వరాల బేరమయా...' (శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం), 'లీలాకృష్ణా నీ లీలలు...' (మహామంత్రి తిమ్మరుసు), 'వేయి శుభములు కలుగునీకు...' (శ్రీకృష్ణార్జున యుద్ధం) మొదలైన పాటలు, గాయనిగా, కథానాయికగా, గుణచిత్రనటిగా ఆమె కనపరిచిన బహుముఖ ప్రతిభ తెలుగువారికి ఎంతో ప్రీతిపాత్రం. పోస్టరుమీద తన బొమ్మ చూసి పాటలకోసం సినిమాలకు వచ్చే ప్రేక్షకుల రోజుల నుంచి ఇవాళ్టి రోజుల వరకు తన ఇమేజ్‌ను అలాగే నిలబెట్టుకున్న విలక్షణనటగాయని ఎ 'స్వర' లక్ష్మి.**



నేను 1927లో కాకినాడ దగ్గరున్న జగ్గంపేటలో జన్మించాను. శ్రావణశుక్రవారం వరలక్ష్మీవ్రతంనాడు పుట్టాను. అందుకే నాకు వరలక్ష్మి అని పేరుపెట్టారు మా అమ్మానాన్నలు. మానాన్నగారు సరిదె నీలాచలం నాయుడు. ఆయనకు ఆడపిల్లలంటే తగని మంటగా వుండేది. ముఖ్యంగా నేను ఎదుట పడితే ఆయన భోజనం కూడా చేసేవాడుకాదు. అంచేత ఆయన భోజనానికి వచ్చే సమయంలో నన్ను గదిలోపెట్టి దాచేసేది మా అమ్మ. మానాన్న కొంచెం వ్యసనపరుడు, విలాసపురుషుడు.

నా నాలుగో ఏటే నన్ను మా పెత్తల్లి (తల్లి అక్క) కర్నూలుకు తీసుకుపోయి పెంచుకుంది. అక్కడ మా పెదనాన్న కె. రంగయ్యనాయుడుగారు ఎంతో శ్రద్ధ తీసుకొని తానే స్వయంగా సంగీతం నేర్పిస్తూ వుండేవారు. 30 వర్ణాలూ, 50 కృతులూ నేర్పారాయన. ఆయనకు కర్నూలులో సంగీత వాయిద్యాలు, గ్రాంఫోన్లు అమ్మే చిన్న షాపు కూడా వుండేది. ఒకనాడు గూడవల్లి రామబ్రహ్మంగారు ఏదో పనిమీద కర్నూలువచ్చి మా షాపులో ఏదో కొనుక్కోవడానికి వచ్చారు. మా పెదనాన్నగారు నెమ్మదిగా ఆయన్ను మాటల్లోదించి "మా అమ్మాయి బాగా పాడుతుంది వింటారా?'' అని అడిగారు.

"ఓ తప్పకుండా! ఏదీ అమ్మాయిని పిలవండి'' అని రామబ్రహ్మంగారు అనగానే నేను కాళ్ల గొలుసులు గలగలమని మోగిస్తూ, చేతిగాజులు తళతళ మెరిపిస్తూ వచ్చి పూల పరికిణీని బంతిపువ్వులా గుండ్రంగా పర్చుకుని కూర్చున్నాను. ఆయన కూర్చోవడానికైనా వ్యవధి ఇవ్వకుండా కృతిని ప్రారంభించాను. ఇరుగు, పొరుగు ఇళ్ల అమ్మలక్కలు, మా స్నేహితురాళ్లు ఖంగుమని మోగుతున్న నా గొంతు వినగానే పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆ ఉత్సాహంతో కృతి తర్వాత కృతి, కనీసం ఓ అయిదు కృతులుదాకా పాడేశాను. రామబ్రహ్మంగారు పరమానంద పడిపోయారు. "నేను బెజవాడ వెళ్లిన తర్వాత కబురుపంపుతాను. అమ్మాయిని తీసుకురండి!'' అని చెప్పి వెళ్ళిపోయారు.

# మనసున మల్లెల మాలలూగెనే...

డా. భానుమతీ రామకృష్ణ

స్వరవాహిని స్వరమోహిని స్వరారోహ స్వరవర్ణిని
చలనచిత్ర ధరణినేలు-భరణిరాణి భానుమతికి
సంగీతపు సామ్రాజ్ఞికి సాటి లేరు లేరు లేరు
స్వప్త స్వర సాగరాల గుప్తమ్మగు నమృతమ్ము
చిలికి చిలికి వెలికి తీసి నిలుపుకొన్నదా గళమ్ము
ఆ మంగళగళమున చిరు పొగరువగరు రంగరించి
సరిగమపదనిషాలామె స్వరసుధలకు సంతరించె...



**ఎప్పుడో దాదాపు నలభై ఏళ్ల క్రితం కొలంబియా వారు వేసిన కాసెట్ అడ్వర్టైజ్‌మెంట్‌లో ముద్రించిన భానుమతి ఊహా చిత్రమిది. అది నిజమే. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆమె చలనచిత్ర వినీలాకాశంలో పోటీ లేకుండా సంచరిస్తున్న విహంగం. ప్రకాశిస్తున్న నక్షత్రం. అందుకే అంటారందరూ - "భానుమతికి సాటి భానుమతే" అని.**

**గాయనిగా, నటిగా, సంగీతదర్శకురాలిగా, దర్శకురాలిగా, రచయిత్రిగా, నిర్మాత్రిగా, స్టూడియో అధినేత్రిగా... వివిధ శాఖల్లో డెబ్బై ఏళ్లు తెలుగుసినిమాతో అనుబంధాన్ని పెంచుకున్న ఆమె మనోభావాలు, ఆ ముచ్చట్లు ఆమె మాటల్లోనే...**

చాలామంది అంటూ వుంటారు 'భానుమతి... భానుమతే' అని. నిజమే! కానీ ఇది అహంకారం కాదు సుమా! ఆత్మస్థైర్యం. అది అందమో, నటనో, స్టేటస్సో, డబ్బో, మరొకటో, మరొకటో ఇచ్చినవి కావు. నా ఆత్మకు ఆ లలితాదేవి ఇచ్చిన స్థైర్యం. నేను నిజం చెప్పడానికి భయపడను. నేను అలా మాట్లాడటం చాలా మందికి కష్టం కలిగిస్తుందేమో కానీ, నేనలా అనకుండా వుండలేను.

నేను భానుమతిని. భానువారంనాడు పుట్టాను (07.09.1925). సూర్యుడు స్వక్షేత్రంలో ఉన్నాడు. జ్యోతిశ్శాస్త్రం మీద గత యాభై ఏళ్లుగా దృష్టిసారించాను. నేను, నా నమ్మకాలు వమ్ముకాలేదు. హస్త సాముద్రికం కూడా కొంత పట్టుబడింది నాకు. మన జీవితాల్ని నవగ్రహాలు మన జననకాలాన్ని బట్టి తిప్పుతుంటాయి. మనిషి చేతుల్లో మనిషి జీవితం వుండదని నా నమ్మకం.

చిన్నతనం నుంచే నాకు సంగీతమంటే చెప్పలేని అభిమానం. మా పుట్టిల్లు, బొమ్మరాజు వారింట కవితా సరస్వతి పీఠం వేసుకుంది. మా చిన్నాన్న జానకిరామయ్యగారూ వాళ్లూ కవులు. మానాన్న బొమ్మరాజు వెంకటసుబ్బయ్యగారే కర్ణాటక సంగీతంలో నాకు తొలిగురువు. మా నాన్నగారికి సంగీతమంటే వీరాభిమానం. ఒక

# జీవితమే సఫలమూ... రాగసుధా భరితమూ...

**జిక్కీ**

వసంతానికి వెయ్యేళ్లొచ్చినా సరే, దాని సొగసు నిత్యనూతనంగానే వుంటుంది. అలుపు సొలుపు లేకుండా అనంతంగా పారే నది జీవన గమనాన్ని ఎక్కడ చూసినా ఆహ్లాదకరంగానే ఉంటుంది. కాలం నిలువెల్లా కరిగిపోతున్నా కోయిల పాడే పాట ఎప్పటికీ గుండె గూటిని తట్టి లేపుతూనే వుంటుంది. శిశువులను, పశువులను జోకొట్టి రసరమ్య లోకాల్లో విహరింపజేసి స్వాంతన చేకూర్చగల మహత్తర శక్తి అమృత గానానికి వుంది. అలాంటి గాన మాధుర్యాన్ని తన గళ సీమలో నింపుకున్న మెలోడీ పాటల మహారాణి జిక్కీ.

గూడవల్లి రామబ్రహ్మంగారి "పంతులమ్మ" ద్వారా చిత్రరంగంలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన జిక్కీ గానవాహిని చివరివరకూ అప్రతిహతంగానే సాగి పోయింది. 'పందిట్లో పెళ్లవుతున్నది...', 'జీవితమే సఫలము...', 'రావోయి మాయింటికి...', 'ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా...', 'వద్దురా కన్నయ్యా...', 'మ్రోయింపవే హృదయవీణ...' వంటి ఎన్నో పాటలు ఆమె గళవిన్యాసానికి మచ్చుతునకలు.



నేను 3.11.1935న పుట్టాను. నా అసలు పేరు పి.జి.కృష్ణవేణి. మా ఇంటి పేరు పిళ్లా. మానాన్న పేరు గజపతినాయుడు. కాబట్టి నాపేరు ముందు పి.జి. వచ్చింది. మా నాన్న ముద్దుగా జిక్కమ్మా అని పిలిచేవారు. అదే నా పేరుగా స్థిరపడింది. ఆ జిక్కమ్మా నుంచే జిక్కీ వచ్చింది. ఆ రోజుల్లో మరో కృష్ణవేణి వుండేవారు. మీర్జాపురం రాజావారు ఆమెను పెళ్లాడారు. మా ఇద్దరికీ తేడా తెలీడం కోసం రికార్డుల్లో నా పేరు పి.జి.కృష్ణవేణి (జిక్కీ) అని వేసేవారు. తర్వాత కృష్ణవేణి తీసేసి జిక్కీ అనే వేస్తూ వచ్చారు. ఇప్పటికీ జిక్కీ అనే వేస్తున్నారు. ఆవిధంగా నాపేరు జిక్కీగానే మిగిలిపోయింది.

నేపు పుట్టింది, పెరిగింది అంతా మద్రాసులోనే. నా చిన్నప్పుడు మైలాపూర్‌లో అద్దె ఇంట్లో వుండేవాళ్లం. ఆ తరువాత రాయపేటలోని నెం.10, శ్రీపురంలో సొంత ఇల్లు కొనుక్కున్నాం. మా తాత, ముత్తాతల కాలంలో వాళ్లు చిత్తూరుజిల్లా చంద్రగిరిలో వుండేవారు. మా నాన్న పేరు గజపతి నాయుడు, అమ్మపేరు రాజకాంతమ్మ. మా నాన్న ఒక నగల దుకాణంలో మేనేజర్‌గా పని చేస్తుండడం వల్ల మేం మద్రాసులోనే స్థిరపడ్డాం. ఆస్తి పాస్తులేవీ లేవు. కేవలం మా నాన్న జీతమే ఆధారం. నేను రెండో తరగతి వరకే చదువుకున్నాను. నాకు చిన్నప్పటి నుంచి అంటే నా ఆరో ఏట నుంచే పాటలు పాడటం అంటే ఇష్టం. మా నాన్న కూడా నన్ను ఎక్కువగా చదివించలేదు. మద్రాసులో వుండి పోవడం వల్ల నాకు తెలుగు చదవడం కూడా రాదు. అరవం మాత్రమే చదవగలను. కానీ రాయలేను.

శాస్త్రీయ సంగీతం ఏమీ నేర్చుకోలేదు. కానీ కేవలం వినికిడి జ్ఞానంతోనే సంగీతం తెలుసుకున్నాను.

# ఓహో చారుశీలా...

డా॥ అక్కినేని నాగేశ్వరరావు

ఆంధ్రుల ఆరాధ్య కథానాయకుడు అక్కినేని. సామాన్యుడు అసమాన్యుడుగా ఎదగడం, నాటకాల నటుడు చిత్రసీమలో సమ్రాట్టుగా రాణించడం.. యివన్నీ భావితరానికి స్ఫూర్తి దాయకాలు. "బాలరాజు", "దేవదాసు", "బాటసారి", "అర్థాంగి", "కలిమిలేములు". యిలా ఒకటా రెండా.. ఎన్నో కళాఖండాలు అక్కినేని కీర్తి కిరీటంలో అలంకారాలు. అక్కినేని ఎక్కలేని ఎత్తుల్లేవు, అందుకోని అవార్డులు లేవు. ఇంతటి మహోన్నత నటుడు మన తెలుగు తెరకు ఇకమీదట లభింపరు. ఈ మహానటుడు చలనచిత్ర సీమలో ప్రవేశించిన తొలిరోజుల్లో గాయకుడు కూడా. ఎస్. వరలక్ష్మి, టి.జి. కమలాదేవి వంటి నాటి నట గాయనీమణులతో సమఉజ్జీగా రాణించిన నటగాయకుడు మన అక్కినేని.

గత అరవైఏళ్లుగా పాఠక జనాభిమానాన్ని చూరగొన్న ప్రతి పత్రిక ఆ మహానటుని కీర్తి ప్రతిష్ఠలని విశ్లేషిస్తూ తమ ఉనికిని ఉద్దీపనం చేసుకుంటూనే వున్నాయి. ప్రతిరోజూ ఏదో ఒక పేపర్‌లో ఆయన ఇంటర్వ్యూ వస్తూనే వుంటుంది. ఆయన నట జీవితానికి సంబంధించి ఇంతవరకూ ప్రజలకు తెలియనిదంటూ ఏదీ లేదు. ఆంధ్రులు అక్కినేనిని ప్రేమించినంతగా మరొకరిని ప్రేమించలేదు. అక్కినేని మహానటుడని అందరికీ తెలుసు. కానీ మంచిగాయకుడు కూడా అని ఎందరికి తెలుసు?



అందుకే ఆయన తొలినాటి నటజీవితంలో ఒక భాగమైన సంగీతం గురించి, ఆయన పాడుకున్న పాటల్ని గురించి చెప్పమని నాగేశ్వరరావుగారిని అడిగితే వారి అంతరంగంలోనుండి ఒలికిన జ్ఞాపకాల రసభాండమిది...

నాగేశ్వరరావుగారి పాటలు, పద్యాలు, స్వరసాధన ఆ కథాకమామీషంతా వారి మాటల్లోనే.

మొదటి నుండీ కూడా నేనేం గొప్ప పాటగాణ్ణి కాను. ఓ గురువు... ఓ గొడవ... యిలాంటివేం లేవు. ఏదో గాలివాటు సంగీతం. చూడండీ! వాల్మీకికి కవిత్వం ఎవరు నేర్పారు? ఏకలవ్యుడికి విలువిద్య ఎవరు నేర్పారు? ఇదీ అంతే.

ఏదో మా గ్రామంలో గుళ్లలో జరిగే భజనలు, కోలాటం, చెక్క భజనలు.. ఇలా గాలితరం పాటలన్నీ పాడుకునేవాణ్ణి. మా అమ్మకు ఆడపిల్లలు లేరు. అంచేత నన్ను ఆడపిల్లలా అలంకరించి ముచ్చట తీర్చుకునేది. దానికి తగ్గట్టు నా గొంతు కూడా అచ్చు ఆడపిల్ల గొంతులాగే ఉండేది. మా స్కూలు వార్షికోత్సవాల్లో 'చంద్రమతి' వేషం నాతో వేయించారు. మా అమ్మకు ఆ వేషమంటే చాలా యిష్టం. ఆ పద్యాల్ని పదేపదే నా చేత పాడించుకుని వింటుండేది. ఆ పల్లెటూళ్లో అదే గొప్ప! శ్రుతి అంటే తెలియదు, రాగమేదో ఎట్లా ఉంటుందో అంతకన్నా తెలీదు.

నాకు చదువుకోవాలని ఉండేది గానీ, మా యింట్లో ఎవరికీ చదువు అబ్బలేదు. మేము అప్పుడే వేర్లు

# నీలి మేఘమాలనో... నీలాల తారనో.....

**పి.బి. శ్రీనివాస్**

**పి.బి. శ్రీనివాస్ - తెలుగువారి తలత్ మహమూద్, స్వీట్ మెలోడీ మాస్టర్. ఆయనది ఓ విలక్షణ కంఠస్వరం. 'ఓహో గులాబి బాల...', 'మనసులోని కోరికా...', 'అందాల ఓ చిలుకా అందుకో నాలేఖ...' వంటి పాటలు ఇప్పటికీ శ్రోతలను అలరిస్తున్నాయి. తరాలు మారుతున్నా తరగని 'గాత్ర సౌరభం' అతనిది. దశాబ్దాలు గడుస్తున్నా ఆ స్వరంలో అపస్వరం ఉండదు. అటువంటి మధురగాత్రం 'పి.బి.శ్రీనివాస్' సొంతం. గాయకునిగా, కవిగా, సంగీత దర్శకుడిగా ఆయనదో ప్రత్యేక స్థానం. నడిచే గ్రంథాలయంలా చేతిలో పుస్తకాలు, కాగితాలు పట్టుకుని, తలపై టోపీ పెట్టుకుని ఏదో ఆలోచిస్తూ వుండే బహుముఖ ప్రజ్ఞాశాలి, అష్టభాషా కోవిదుడు, కవి, గీత రచయిత, గాయకుడు శ్రీనివాస్.**



నేనింతవరకూ నా వయస్సు ఎక్కడా చెప్పుకోలేదు. ప్రతిక్షణం శ్రమించే వారికి వయస్సు గుర్తుకొస్తే నిరుత్సాహం వచ్చేస్తుందని నా భయం. అయినా చెబుతాను - 22.07.1930లో పుట్టాను. మా అమ్మ శేషగిరమ్మ, మా నాన్న శ్రీమాన్ ప్రతివాది భయంకర వెంకట లక్ష్మణఫణీంద్రస్వామి. మా ఇంటిపేరు 'ప్రతివాది భయంకర'. మా పూర్వీకులంతా వేద, తర్క శాస్త్రాల్లో కాకలు తీరిన విద్వాంసులు. అలాంటి గొప్పవాళ్లింట్లో పుట్టాను నేను. సంగీతమంటే మా నాన్నగారికి చాలా గౌరవమేగానీ సినిమా సంగీతం గిట్టేది కాదు. అయితే మా అమ్మ తరపు వారంతా సంగీతంలో నిష్ణాతులే. మా అమ్మ చాలా కమ్మగా పాడేవారు. ఇవాళ నేనీ స్థాయిలో వున్నానంటే బీజం మా అమ్మ దగ్గర్నుంచే వచ్చింది. మా సిస్టర్ శ్రీమతి మణి రఘునాథ్ వీణావాదనలో మంచి విదుషీమణి.

మా స్వస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని గొల్లప్రోలు. అయితే నేను పుట్టింది, పెరిగింది, చదివింది అంత కాకినాడలోనే. మా నాన్న కో ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారుగా ఉద్యోగం చేసేవారు. ఆయనకు అడపాదడపా అక్కడికీ, ఇక్కడికీ బదలీ అవుతుండడం వల్ల కాకినాడలో మా మేనమామ కిళాంబి కృష్ణమాచార్యుల వారి ఇంట్లోనే మకాం ఏర్పాటుచేసి, చదువులకని మా నాన్న డబ్బు నెల నెలా పంపుతూ వుండేవారు. కాని, నాకు, నా తమ్ముడికీ (రామానుజం) చదువు మీదకన్నా ఆట పాటల్లోనే ఆసక్తి ఎక్కువ. ముఖ్యంగా సినిమాలు చూడడం కోసం - ఎన్నెనా ఘనకార్యాలు చేసేవాళ్లం. ఎంతటి ముఖ్యమైన పాఠాలనైనా సినిమాల కోసం ఉదారంగా త్యాగం చేసేసే వాళ్లం. అసలు సమస్య ఎక్కడొచ్చిందంటే మా నాన్న నెలలో నాలుగు సినిమాలకు సరిపోయే డబ్బు పంపేవారు. కానీ అదే మూలకు? ఊర్లో వున్న నాలుగు థియేటర్లలో ఏ ఆట మారినా మొదటి ఆటకే హాజరుకావాలాయె! ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం... ఇలా అన్ని భాషల చిత్రాలు వచ్చేవి. సినిమాలకని మానాన్న పంపే పైకం వీటన్నిటికి ఎలా చాలుతుందీ! పైగా చూసిన సినిమాలే మళ్లీ మళ్లీ చూసే అలవాటుండేది. అందుకని మా డబ్బు మేమే సంపాయించే వాళ్లం, అంత చిన్న వయసులో మేమేం చేయగలం - ఒక్క చక్కని ఉపాయం కనిపెట్టాం. మాక్కావలసినదెంత? రూపాయన్నరో, రెండున్నరో చిక్కితే చాలు - ఆ రోజుల్లో బోలెడన్ని సినిమాలు చూసేయొచ్చు. నేల టిక్కెట్టు మనిషికి అణాన్నర. అంచేత, చిత్తుకాయితాలమ్మడం మొదలుపెట్టాం. కనిపించిన కాగితాలన్నీ పోగుచేసేవాళ్లం.

# ఏ దివిలో విరిసిన పారిజాతమో...

**ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

**తెలుగు చలనచిత్ర చరిత్ర నుండి ఒక హీరో పేరు తీసేస్తే ఒక అధ్యాయం తొలగిపోతుంది. కానీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం పేరు తీసేస్తే అది తన ఆత్మనే కోల్పోతుంది. మూడు దశాబ్దాలకు పైగా తెలుగు చలనచిత్ర రంగానికి శ్రేష్ఠతను చేకూర్చిన వ్యక్తి బాలు అంటే అతిశయోక్తి కాదు. 70వ దశకాన్ని లయబద్ధం చేసి 1980, 90 దశకాల్ని మధుమాధురీమయం చేసిన ఈయన స్వరం ఈ రోజు సైతం తొలకరి జల్లంత స్వచ్ఛంగా మృదువుగా వినిపించి మైమరపిస్తూంటే ముచ్చట పడని సంగీతాభిమాని ఎవరు? తెలుగు సినీ సంగీత సాధనలో దైవత్వాన్ని పొందిన లేదా అటువంటి భావనకు దగ్గరగా తీసుకెళ్లగలిగిన సత్తా వున్న గాత్రమేదైనా వుంది అంటే అది నిస్సందేహంగా బాలసుబ్రహ్మణ్యందే. ఎల్లలు దాటి దేశవిదేశాల్లో శ్రోతలను తన గాత్రంతో ప్రభావితం చేసిన ఆయన స్వరం తెలుగు సినీ సంగీతం నుండి విడదీయలేనిది.**



నా పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. 04.06.1946 న జన్మించాను. మాది నెల్లూరు. సంప్రదాయ బ్రాహ్మణకుటుంబం. మా నాన్న శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు. హరికథకుడు. హరికథలు చెబుతూ వచ్చే కానుకలతో, సంభావనలతో మా కుటుంబాన్ని పోషించేవారు. ఆయనకు నన్ను ఇంజనీర్‌ను చేయాలని వుండేది. నాకోసం, నా చదువు కోసం నిరంతరం శ్రమించేవారు. మా నాన్నగారే సంగీతంలో నాకు తొలి గురువు. మా నాన్న గారివల్ల సంగీతం వచ్చినా నాలో పాడటం పట్ల పిపాస పెంచింది నా సోదరుడు కీ.శే. లింగమూర్తి. మా నాన్న హరికథలు చెప్పడమే గాకుండా, అప్పుడప్పుడూ భక్తిరస నాటకాలు కూడా ప్రదర్శించేవారు. ఇంకేం, నేను కూడా చిన్నప్పుడే నటన, సంగీతం... ఈ రెండు కళల పట్ల ఆసక్తి పెంచుకున్నాను. నా ఐదేళ్ల వయసులోనే మా నాన్నగారు వేసిన 'భక్త రామదాసు' నాటకంలో రామదాసు కొడుకుగా వేషం వేసి, పాటలు పాడి వినిపించాను. ఆ రోజుల్లో మా యింట్లో రేడియో కూడా లేదు. కొనడానికి కూడా స్థోమత లేదు. పక్కింట్లో వాళ్ల రేడియోలో వినిపించే పాటల్నే, ఎక్కడో దేవలోకంలో నుండి వస్తున్నట్లుగా వింటూ ఎంజాయ్ చేసేవాడ్ని. ఆ తర్వాత ఎప్పుడో మా అన్నయ్యకి పెళ్లైన తర్వాత, మా యింట్లోకి రేడియో వచ్చింది. బహుశా భగవంతుడి దయేమో. చిన్నప్పటి నుంచీ కూడా, ఏ పాటైనా సరే, ఎంత కష్టమైన పాటైనా సరే ఇలా వింటే అలా పాడేసేవాడ్ని. మా మేనమామ శ్రీనివాసరావు నన్ను తనతో నగరిలో వుంచుకుని పి.సి.ఎన్. బోర్డు హైస్కూల్‌లో మూడు, నాలుగు ఫారమ్స్ చదివించాడు. అక్కడి నుండి ఐదో ఫారం నుండి ఎస్.ఎస్.ఎల్.సి. వరకు శ్రీకాళహస్తిలో ఆర్.పి.బి.ఎస్.బోర్డు హైస్కూల్‌లో చదివాను.

మా తరగతి పిల్లలు మాత్రం నాతో ప్రత్యేకంగా పాడించుకుని వినేవారు, వారి అభినందనలకు చాలా పొంగిపోయేవాడ్ని. పి.సుశీల, ఎస్.జానకిగార్ల పాటల్ని పాడేవాడిని, అలా పాటలు పాడాలనే కోరిక ఎంత వున్నా,

# కురిసే వెన్నెల్లో మెరిసే గోదారి

**పి. రామకృష్ణ**

**'చిక్కావు చేతిలో చిలకమ్మా...', 'ఎదగడాని కెందుకురా తొందరా...', 'శారదా నను చేరగా...', 'పాండురంగ నామం...' వంటి మధుర గీతాలు ఆనాటి శ్రోతల్ని ఎంతో అలరింపజేసిన గీతాలు. ఆ పాటలు పాడిన గాయకుడు రామకృష్ణ. ఆ పాటలు విన్నవారంతా తను ఘంటసాలను ఇమిటేట్ చేసి పాడుతున్నాడని మొదట్లో అనేవారు. అది ఒక గౌరవంగా భావించారు రామకృష్ణ. ఘంటసాల తను పాడాల్సిన కొన్ని పాటలు రామకృష్ణ చేత పాడించి ప్రోత్సహించారు కూడా. 'పోయినోళ్లందరూ మంచోళ్లు ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గురుతులు' అన్నట్లు ఘంటసాల గారి తీపి గుర్తుగా మిగిలిన గాయకుడు వి. రామకృష్ణ.**



నేను 20.08.1947లో జన్మించాను. వి.రంగశాయి, వి.రత్నంగార్లు నా తల్లితండ్రులు. నేను చిన్నప్పటినుంచీ మంచి సంగీత వాతావరణంలోనే పెరిగాను. విజయనగరంలో మా తాతగారు పులిపాక ముకుందరావు గారు వైణిక విద్వాంసులు. ఆయన వారి కూతుళ్లందరికీ సంగీత శిక్షణనిప్పించారు. మా అమ్మ కూడా ద్వారం వెంకటస్వామి నాయుడు గారి వద్ద సంగీతాన్ని నేర్చుకున్నారు. అలా యింట్లో నిరంతరం మా అమ్మ సంగీత సాధన చేసేవారు. అయితే ఒకటి, మా అమ్మ దగ్గర నేను సంగీతం నేర్చుకున్నది మాత్రం చాలా... చాలా... తక్కువ. కేవలం వినికిడి శక్తి వల్లే నాకు స్వరజ్ఞానం వంటబట్టింది. ప్రముఖ గాయని పి.సుశీల గారు మా అమ్మకు సొంత చెల్లెలు. అంటే ఆమె మా పిన్నిగారన్నమాట. అన్నమాటేమిటి ఉన్నమాటే.

మా నాన్న మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టరుగా పని చేసేవారు. అందువల్ల మేం హైదరాబాదులోనే వుండేవాళ్లం. ఇంట్లోవాళ్లు నా చదువు గురించి బాగా శ్రద్ధ తీసుకునేవారు. నాకు చదువుకంటే కూడా పాటలు పాడడం పట్ల అనురక్తి ఎక్కువగా ఉండేది. దాంతో నా పదిహేనేళ్ల వయసులోనే నేదునూరి కృష్ణమూర్తిగారి వద్ద శాస్త్రీయ సంగీతం కొంతకాలం నేర్చుకున్నాను. చదువులో వున్న ఒత్తిడితో నా సంగీతాభ్యాసం అనతికాలంలోనే అటకెక్కేసింది.

ఆ రోజుల్లో నేను ఘంటసాలగారి వీరాభిమానిని. ఆయన పాటలు ఎప్పుడూ నా నోట్లో నానుతుండేవి. చిన్నతనంలో వేసవి సెలవులొచ్చేస్తే చాలు మా పిన్ని (పి.సుశీల) వద్దకు మద్రాసు కొచ్చేసేవాడ్ని. మా పిన్నితో కలిసి రికార్డింగ్‌లకు వెళ్తూ శెలవులన్నీ హాయిగా గడిపేవాడ్ని. ఓరోజు మా పిన్ని "ఒరే దాసూ... (మా యింట్లో నన్ను దాసు అని పిలుస్తారు) ఈ రోజు మీ గురువుగారితో "డ్యూయెట్ సాంగ్" అన్నారు. నేను ఎగిరి గంతేసాను. అంటే ఆ రోజు నేను మొదటిసారిగా ఘంటసాలగారిని చూడబోతున్నానన్నమాట. జెమినీ స్టూడియోలో రికార్డింగ్. అక్కడ ఆర్టిస్టు రూంలో లూజు జుబ్బా వేసుకుని, తెల్ల లుంగీ కట్టుకుని తలపాగా చుట్టుకొని కూర్చుని వున్నారాయన. ఆయన ఎవరోలే అనుకున్నాను. అంతలో మా పిన్ని ఆయన దగ్గరకు వెళ్లి 'నమస్కారం మాష్టారూ' అని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gnapakalu**

* * *